శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## కరుణించమ్మ,,,,, కాపాడమ్మ,,,, సత్యమ్మతల్లి



**కలువాయి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త** తోపుగుంట అగ్రహారం గ్రామదేవత శ్రీసత్యమ్మ తల్లికి పాల పొంగళ్ళు సమర్పణ కార్యక్రమాన్ని ఆదివారం గ్రామస్తులు నిర్వాహకలు ఆద్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రతి ఇంటి నుండి అమ్మవారి పొంగలి నైవేద్య సామగ్రానిని అలంకరించిన గంపలలో నింపుకొని సాంప్రదయా బద్దంగా మహిళలు తలపై వుంచుకొని తప్పెట్లు మేళలాతో భారీగా బాణా సంచిని పేలుస్తు అమ్మవారి సన్నిధికి చేరుకున్నారు. అనంతరం పాలపొంగళ్ళు పొంగించి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. ఏడాదికొకసారి నిర్వహించే ఈ పాల పొంగళ్ళు కార్యక్రమానికి గ్రామం నుండి జీవనాధారం కోసం వెళ్లిన గ్రామస్తులు గ్రామానికి చేరుకొని అమ్మవారికి మొక్కులు తీర్చుకోవడం అనవాయితీ అమ్మవారి దేవస్ధానం నందు విశేష పూల అలంకరణలో ప్రతిష్టిం చిన అమ్మవారి ప్రతిమ భక్తులను ప్రత్యేకంగా ఆకర్షించడం విశేషం. ఈకార్యక్రమానికి భారీ ఎత్తున బాణా సంచిని పేల్చడం మరో ఆకర్షణ, మద్యహ్నం భక్తులకు పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణతో మజ్జిగ చలి వేంద్రాలు నిర్వహించారు. వెంకటగిరి మాజీ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణా కలువాయి జడ్పిటిసి సభ్యులు బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ నాపా .నికిల్ లు వేరువేరుగా అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రస్తుతం సత్యమ్మతల్లి నూతన ఆలయ నిర్మాణ పనులు జరుగుతుండడం విదితమే అతి తక్కువ సమయంలోనే ఆలయ ప్రారంబోత్స వానికి నోచుకోనున్నదని నిర్వహకులు తెలిపారు.

## ఎన్నికల విధులు బాధ్యతాయుతంగా చేపట్టాలి



**కోవూరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎన్నికల విధులు నిర్వహించే సెక్టోరియల్ అధికారులు, పోలీస్ అధికారులు తమకు కేటాయించిన విధులు, బాధ్యతలను పారదర్శకంగా నిర్వహించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం సెక్టోరియల్ అధికారులు, పోలీస్ అధికారులకు ఎన్నికల్లో చేపట్టాల్సి న విధులు, బాధ్యతలపై శిక్షణా శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరికి ఇచ్చిన బాధ్యతలను వారు సక్రమంగా నిర్వహించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ అధికారులు వారికి కేటాయించిన పోలింగ్ బూత్‌లలో మౌలిక సదుపాయాలు ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి ఉన్నాయా అనే విషయాలను నిశితంగా పరిశీలించాల్సి న అవసరం ఉందన్నారు. అదేవిధంగా వారి వారికి సంబంధించిన పోలింగ్ కేంద్రాల్లో గత ఎన్నికల్లో ఏమైనా రీ పోలింగ్ జరిగిందా.. 10 శాతం కంటే తక్కువ పోలింగ్ జరిగిందా అనే విషయాలను వారు పరిశీలించాల్సి న అవసరం ఉందన్నారు. దానికి అనుగుణంగా ఎన్నికల కమిషన్ రూపొందించిన నియమావళి ప్రకారం ప్రత్యేక దృష్టి పెట్టాల్సి న అవసరం ఉందన్నారు. అదేవిధంగా ఈవీఎంలపై ఈ అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలన్నారు. దీంతో పాటు మాక్ పోలింగ్ ఏ విధంగా నిర్వహించాలి అనే విషయాలపై కూడా పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుంటేనే మంచిదని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా కోవూరు ఈఆర్‌వో డిప్యూటీ కలెక్టర్ ఎం. శ్రీనివాసులు సెక్టోరియల్ అధికారులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్లు మధు, జమీర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమణయ్య, తదితరులు ఉన్నారు.

## పొగాకు బోర్డు చైర్మన్‌గా గుత్తా వాసు



**వలేటివారిపాలెం ఫిబ్రవరి 18, ప్రభాతవార్త** వలేటివారిపాలెం గ్రామానికి చెందిన గుత్తా వాసుబాబును కేంద్రప్రభుత్వరంగ సంస్ద పొగాకు బోర్డు వైస్‌చైర్మన్‌గా నియమించారు. గుంటూరులోని పాలకమండలి నిర్ణయం మేరకు ఈయనకు ఈ పదవిని కట్టబెట్టారు. పొగాకు బోర్డు పాలకమండలిలో ఇప్పటికే ఈయన మెంబరుగా వ్యాపారవర్గాలకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వైస్ చైర్మన్ పదవిని వ్యాపారవర్గాలకు కేటాయించడంతో ఈ పదవి వాసుబాబును వరించింది. ఈ మేరకు శుకవారం ఉత్తర్వులు విడుదల చేశారు. బోర్డు ఎక్జిక్యూటివ్ డైరక్టర్ శ్రీధర్‌బాబు, బోర్డు సక్రటరి దివి వేణుగోపాలరావులు వాసుబాబును శాలువా కప్పి సన్మానిం చారు. పొగాకు బోర్డు చైర్మన్ చిడిపోతు యశ్వంత్ కుమార్ వలేటివారిపాలెం మండలంలోని శింగమనేనిపల్లె నివాసి కావడం, వైస్‌చైర్మన్ వలేటివారిపాలెం గ్రామానికి చెందిన వాసుబాబులు ఇద్దరు వ్యవసాయకుటుంబానికి చెందినవారు కావడం గమనార్హం. దీంతో పొగాకు రైతు సంఘం నాయకులు తాటికొండ వెంకరమణయ్య, శింగమనేనిపల్లెకి చెందిన గుర్రం లక్ష్మినరసింహం, సీపీఎం నేత మాదాల రమణయ్య, వలేటివారిపాలెం సొసైటీ మాజీ అధ్యక్షులు గుత్తా మహేశ్వరరావు, వలేటి నరసింహంతోపాటు పలువురు ఆదివారం హర్షం వ్యక్తం చేశారు.

## కార్మికులను గొడుగులా కాపాడేది ఏఐటియుసి




ఉలవపాడు, ఫిబ్రవరి18, ప్రభాతవార్త ఏఐటియుసి ఆవిర్భవించిన నాటి నుండి నేటివరకు కార్మిక, కర్షకులను గొడుగులా కాపాడుతూ ఏఐటియుసి ముందుకు సాగుతుందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు అన్నారు. ఉలవపాడు మండలం కరేడు గ్రామంలో ఏఐటియుసి అనుబంధ ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం శ్రీనివాసులు అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి కందుకూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి బూసి సురేష్‌బాబు, ఏఐటియూసి కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి ఆనందమోహన్, ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రకారం జిల్లా నాయకులు గద్దల బాలకోటయ్యలు ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రసంగించారు. 1920వ సంవత్సరంలో కార్మికుల హక్కుల సాధనకై ఏఐటియుసి ఆవిర్భవించడం జరిగిందన్నారు. నాటినుండి కార్మిక కర్షకుల కోసం ప్రభుత్వాలను ఎదిరించి మరి అనేక పథకాలను, కార్మిక చట్టాలను తీసుకుని వచ్చి కార్మికులను కాపాడుకుంటూ వస్తుందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వాల నుండి భవన నిర్మాణ కార్మికులకు రావాల్సి న అనేక పథకాలను చాలామంది కార్మికులు అవగాహన లేక పొందడంలేదని, వాటిగురించి కార్మిక సంఘ నాయకులకు వివరించి ప్రతిఒక్క పథకాన్ని అందేలా చూడాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు కరేటి రమణయ్య, మల్లారపు శ్రీనివాసులు, గడిపూడి సురేష్, కామెంట్ల సుబ్బారావు, మక్కే మురళి, తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ పాల వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం

అల్లూరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త కల్తీ పాలు తాగడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం వుందని విశ్రాంత జీవశాస్త్ర ఉపాధ్యాయుడు కొప్పు శ్రీనివాసులు తెలిపారు. 2025 సంవత్సరం నాటికి 87 శాతం మంది భారతీయులు క్యాన్సర్ బారినపడే అవకాశం వుందని డబ్ల్యుహెచ్‌లో తెలిపిందని చెప్పారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ భారతీయ మార్కెట్లలో అందుతున్న పాలు కల్తీ అని పేర్కొందని తెలిపారు. ఈ పాలు తాగడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం వుందని తెలిపారు. ఈ కల్తీని నియంత్రించకపోతే భారతదేశంలో అధిక జనాభా క్యాన్సర్‌కు గురవుతారని తెలిపారు. భారతదేశంలో విక్రయించే పాలలో 68.7 శాతం కల్తీ పాలు అని తెలిపారు. ఈ కల్తీ పాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని కోరారు.

# నిస్వార్ధ సేవకు వందనం- ఎంపీ ఆదాల



నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా నిస్వార్ధంతో ప్రజాసేవ చేస్తున్న వాలంటీర్ల సేవాదృక్పథానికి వందనం అభివందనం అని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్‌ఛార్జీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆదివారం నెల్లూరు నగరంలోని పరమేశ్వరి కళ్యాణ మండపంలో నెల్లూరు రూరల్ నియోజకవ ర్గంలోని 26,27,28,29,30,31 మున్సిపల్ కా ర్పొరేషన్ డివిజన్లలోని సచివాలయాల్లో పనిచేస్తున్న వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో సేవామిత్ర, సేవారత్న, సేవావజ్ర వంటి సేవ పురస్కారాలను ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి అందించారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న విధానానికి తోడుగా సీఎం జగనన్న ఆశయ సాధనను నెరవేర్చే క్రమంలో గౌరవ వేతనంతో నిస్వార్ధంగా ప్రజాసేవ చేస్తున్న వా లంటీర్లకు, అందుకు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తున్న వారి కుటుంబ సభ్యులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి తెలి పారు. ప్రజాసేవ చేసే అవకాశం చాలా తక్కువ మం దికి మాత్రమే వస్తుందని, ఇప్పుడు ఆ అవకాశం చా లా తక్కువ మందికి మాత్రమే వస్తుందని, ఇప్పుడు ఆ అవకాశం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ద్వారా ప్రజా సేవ చేస్తున్న వాలంటీర్లకు వచ్చిందని ఆ అవకాశాన్ని వాలంటీర్లు చక్కగా వినియోగించుకొని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలను సాధించే దిశగా ప్రజలకు సేవ చేయడం ప్రశంసనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నెల్లూరు నగర వైసీపీ అధ్యక్షులు సన్నపురెడ్డి పెంచలరెడ్డి, ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, తదితరులతో పాటు డివిజన్ల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, వార్డు సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# కోళ్లకు నష్ట పరిహారం మరి ఇంత దారుణమా..



**కోవూరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** రెండేళ్ల క్రితం దేశాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారి నుంచి ప్రజలు ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మరలా కోళ్లకు బర్డ్ ఫ్లూ వ్యాధి సోకడంతో జిల్లాలో ఈ వ్యాధి కలకలం సంచలనం కలిగిస్తుంది. జిల్లాలోని పొదలకూరు మండలం చాట్లగొట్ల, కోవూరులోని గుమ్మలదిబ్బ గ్రామాల్లో ఈ బర్డ్ ఫ్లూ వ్యాధి కారణంగా అధిక సంఖ్యలో కోళ్లు మృతిచెందడం, భోపాల్‌కు ఈ మృతికి గల కారణాలు శాంపిల్ పంపడంతో అక్కడ ఈ కోళ్లకు గల వ్యాధి నిర్ధారణ అయింది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఈ వ్యాధిపై ప్రత్యేక సమీక్ష నిర్వహించి ఈ వ్యాధి కారణంగా మృతిచెందిన గ్రామాల్లో 3 నెలల పాటు చికెన్ అమ్మకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు కూడా ఇచ్చారు. ఈ విషయం జిల్లాలోని పౌల్ట్రీ రైతులు, అమ్మకాలు సాగించే యాజమానుల్లో ఆందోళన బయలుదేరింది. ప్రస్తుతం చికెన్ , గుడ్ల ధరలు ఆకాశాన్నంటుతున్న నేపథ్యంలో ప్రస్తుతం ఈ వ్యాధి కారణంగా ఈ రెండు ధరలు పూర్తిగా పడిపోతాయని పౌల్ట్రీ యాజమానులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ఈ విషయంలో తమ పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని వారు కోరుతున్నారు.

**- కోళ్లకు నష్ట పరిహారం మరి ఇంత దారుణమా.**

కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామంలో కోళ్లకు బర్డ్ ఫ్లూ వ్యాధి రావడం విధితమే. ఇటువంటి పరిస్థితుల్లో పశు సంవర్ధక శాఖ ఈ గ్రామంపై ప్రత్యేక దృష్టి సారించి రాపిడ్ ఫోర్స్ టీమ్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. పశు వైద్యులు, పశు సహాయకులు పీపీఈ కిట్లు ధరించి 222 పెద్ద కోళ్లు, 148 చిన్న కోళ్లను కోళ్ల యాజమానుల నుంచి లాక్కుని , గోనె సంచుల్లో కుక్కి పెదనద గొయ్యి తీసి అందులో పడవేసి క్రిమిసంహారక మందులు చల్లి ఆ గుంటను పూడ్చివేశారు. ఈ సందర్భంగా ఈ కోళ్లను పెంచుతున్న యాజామనులు తీవ్రస్థాయిలో ఆందోళన చెందుతున్నారు. తాము పెంచుకుంటున్న కోళ్ల వందల నుంచి వేలాది రూపాయల ధర పలికే పరిస్థితి ఉందని, కానీ పశు సంవర్ధక శాఖ అధికారులు మాత్రం ప్రభుత్వం నిర్ణయించిన ధర పెద్ద కోళ్లకు 90 రూపాయలు, చిన్న కోళ్లకు 20 రూపాయలు, బాతులకు 130 రూపాయలు ఇస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రభుత్వం ఇచ్చే ఈ ధర రోజూ తాము కోడికి పెట్టే దాణా కూడా రాదని ఆవేదన చెందుతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం పునరాలోచించి లక్షణంగా ఉన్న తమ కోళ్లను పశు సంవర్ధక శాఖ వైద్యులు ఇంటిలో నుంచి లాక్కుని వచ్చి మెడ పిసికి చంపేశారని, ఇది తమకెంతో బాధ కలిగించింద న్నారు. కనీసం నష్టపరిహారం అయినా తమకు ఇవ్వాలని ఈ సందర్భంగా పలువురు ఆవేదన చెందుతున్నారు. ఈ విషయమై పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మహేశ్వరుడిని ప్రభాతవార్త వివరణ కోరగా.. ఈ కోళ్ల విషయంలో ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం పెద్ద కోళ్లకు 90 రూపాయలు, చిన్న కోళ్లకు 20 రూపాయలు, బాతులకు 130 రూపాయలు మాత్రమే ఇవ్వాలని ఉందని, అయితే కొంతమంది ఈ కోళ్ల యాజమానులు తమకు నష్టపరిహారం పెంచాలని ఆవేదన చెందుతున్నారని, ఈ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

# కందుకూరు వైసీపీ అభ్యర్ధిగా కటారి అరవింద యాదవ్

**కందుకూరు, ఫిబ్రవరి18, ప్రభాతవార్త** కందుకూరు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థిగా కటారి అరవింద యాదవ్‌ను నియమిస్తూ వైసీపీ అధిష్టానం ప్రకటించింది. ఈ మేరకు గత రెండు నెలలుగా ఆ పార్టీలో ఏర్పడిన ప్రతిష్టంభన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి తొలగించారు. అందునా బీసీ మహిళకు కేటాయించడం విశేషం. సీనియర్ శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డిని పక్కనపెట్టి తిరుపతిజిల్లా గూడూరుకు ప్రాంతానికి చెందిన ఆదిశంకరా కళాశాల యజమాని వంక పెంచలయ్య పెద్దకుమార్తె కటారి అరవిందయాదవ్‌ను నియమించారు. గత రెండురోజుల క్రితం ఆమెఅభ్యర్ధిత్వాని ఖరారు చేస్తూ వైసీపీ అధిష్టానం 7వ విడత విడుదల చేసిన జాబితాలో ఆమె పేరును పొందుపరిచి ప్రకటించారు. 30ఏళ్ల వయస్సు ఉన్న ఆమె మాస్టర్ ఆఫ్ బిజినెస్‌లో ఉన్నత విద్య చదివారు. అరవింద తండ్రి వివిధ కళాశాలల యజమాని కావడం, అత్తవారు చెన్నై నగరంలో రియలెస్టేట్ వ్యాపారం కావడం విశేషం. చిన్నవయస్సులోనే వైసీపీ అభ్యర్ధిగా అమెను కరారు చేయడం జరిగింది. కాగా గత నెల రోజులుగా వైసీపీ పార్టీలో అనేక పరిణామాలు చోటుచేసుకున్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే, మాజీమంత్రి, సీనియర్ నేత మానుగుంట మహీధర్‌రెడ్డిని కాదని, ఓ బీసీ మహిళా, అందునా యాదవ సామాజిక వర్గానికి చెందిన వారిని ఇక్కడ కేటాయించడం జరిగింది. తిరుపతి జిల్లా కు చెందిన వారిని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడంతో శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి అశంలో అలజడి ఏర్పడింది. కాగా శనివారం స్థానిక వైసీపీ కార్యాలయంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి ఆయనతో మంతనాలు సాగించారు. ఆయన ఏ నిర్ణయం తీసుకుంటారోననా కార్యకర్తలు ఎదురు చూస్తున్నారు.



# ఇది నిజమేనా ! ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, సుకుమార్‌రెడ్డి మళ్లీ కలుస్తున్నారా !!

## వైసిపి కోఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మంతనాలకు ఎమ్మెల్యే తలొగ్గుతారా !!!

**కావలి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త** ఒకప్పుడు ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి, మన్నెమాల సుకుమార్‌రెడ్డిల మధ్య విడదీయలేని బంధం. దీంతో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి, కావలి ఎయంసి చైర్మన్‌గా పదవులను కట్టబెట్టి షాడో ఎమ్మెల్యేగా పనిచేశారన్న ప్రచారం సాగింది ఆనాడు. ఆ తర్వాత వారిద్దరి మధ్య ఏమి జరిగిందో తెలియదు కానీ పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే స్థాయికి చేరింది. ఫలితంగా మన్నెమాలపై సస్పెన్షన్ వేటు పడింది. దీంతో వారిద్దరి మధ్య వున్న రాజకీయం రసకందాయంగా మారింది. వైసిపి అధిష్టానం వద్ద ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకుని అవినీతి అక్రమాలు బయటపెట్టుకున్నట్లు ప్రచారమైంది. ఈ నేపధ్యంలో వారిద్దరు మళ్లీ కలుస్తారని, ఇది నిజమేనా అన్న ప్రచారం జోరుగా సాగుతోంది. నిన్నగాక మొన్న వైసిపి మూడు జిల్లాల కోఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కావలి ఎమ్మెల్యే నివాసానికి రావడం మన్నెమాల సస్పెన్షన్ ఎత్తివేతపై చర్చలు జరపడంతో మన్నెమాల మళ్లీ తెరపైకి వచ్చారు. కావలి నియోజకవర్గంలో మన్నెమాల సుకుమార్‌రెడ్డి పెత్తనంతో కావలి భ్రష్టు పట్టిందని అతనిని పక్కన పెడితే పార్టీ బాగుంటుందన్న అభిప్రాయానికి వచ్చిన కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆయనపై సస్పెన్షన్ వేటు వేయించారు. కావలి ఎయంసి చైర్మన్‌గా, కావలి వైసిపి బాధ్యతల్ని భుజస్కందాలపై వేసుకుని ఇష్టారాజ్యంగా వ్యవహరించిన మన్నెమాలపై వేసిన సస్పెన్షన్ వేటు జిల్లాలోనే తీవ్ర సంచలనం సృష్టించింది. దీంతో వీరిద్దరి మధ్య పెద్ద రాజకీయ అగాధమే ఏర్పడింది. వైసిపి అధిష్టానం వద్ద వీరిద్దరు ఒకరిపై ఒకరు అవినీతి ఆరోపణలు చేసుకోవడం తెలిసిందే. ఇటువంటి పరిస్థితులలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి కనుసైగలతోనే కావలి నియోజకవర్గంలో అవినీతి అక్రమాల దందాను కొనసాగించినట్లు వైసిపి అగ్రనేతలకు మన్నెమాల ఫిర్యాదు చేసినట్లు ఈ జిల్లాలో జోరుగా ప్రచారం సాగింది. ఈ నేతలిద్దరు ఎడమొహం, పెడమొహంగా వున్నారు. ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిపై నెల్లూరులో మీడియా సమావేశం నిర్వహించి ఆయన బాగోతం బట్టబయలు చేసేందుకు కార్యాచరణ కూడా రూపొందించడం జరిగింది. ఎమ్మెల్యే ఆగ్రహంతో ఆ మీడియా సమావేశం రద్దు అయింది కూడా. ఇటువంటి పరిస్థితులలో వైసిపి అగ్రనేత విజయసాయిరెడ్డి, తదితర నేతలు మన్నెమాల సుకుమార్‌రెడ్డిని పార్టీలో మళ్లీ చేర్చుకోవాలని నెల్లూరులో సమావేశం నిర్వహించడం కూడా జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యేతో పాటు కావలి వైసిపి నేతలు కూడా మన్నెమాల రాకను అడ్డుకున్నారు. అక్కడ ఉద్రిక్తత కూడా నెలకొనింది. ఆ తర్వాత తాడేపల్లిలో కూడా ఈ సమావేశం జరిగింది. అక్కడ కూడా ఎమ్మెల్యే ఒప్పుకోకపోవడంతో ఇక మన్నెమాల జోక్యం కావలి వైసిపిలో వుండదన్న ప్రచారం సాగింది. ఇటీవల కావలిలో మన్నెమాల నివాసంలో ఆయన జన్మదిన వేడుకలు, నూతన సంవత్సర వేడుకల సందర్భంగా తన బలం చూపించారు. జగన్ ఆదేశాల మేరకే పనిచేస్తానని చెబుతూనే మరో పక్క కావలిలో ఎమ్మెల్యే బొమ్మలు లేకుండా ఫ్లెక్స్‌లు వేయడం తీవ్ర చర్చకు దారితీసింది. అంతేకాకుండా మన్నెమాల ఎమ్మెల్యే టికెట్ కోసం పైరవీలు చేశారు కూడా. ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ధాటికి తట్టుకోలేక మన్నెమాల మకాంను నెల్లూరుకు మార్చారు. అప్పుడప్పుడు చుట్టుపు చూపుగా కావలికి వస్తున్నారు. ఇటువంటి పరిస్థితులలో వైసిపి కోఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కావలి ఎమ్మెల్యే నివాసానికి వచ్చారు. సుకుమార్‌రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించాలని చెప్పినట్లు తెలుస్తోంది. ఇక్కడ కూడా వైసిపి నేతలు ఆయన అవసరం లేదని, ఆయన వస్తే పార్టీ ఇబ్బందులు పడుతుందన్న వాదనను మళ్లీ వినిపించినట్లు తెలుస్తోంది. ఇక మీ ఇష్టం అంటూ ఆయన వెళ్లిపోయినట్లు తెలుస్తుంది. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మన్నెమాలపై సస్పెన్షన్ వేటు తొలగించి పార్టీలో పాత స్థానం రేపుమాపో కట్టబెడతారన్న ప్రచారం సాగుతోంది. 'ఇది నిజమేనా...వీరిద్దరు మళ్లి కలుస్తారా...ప్రజలు చీకొట్టరా, ఏమనుకుంటారు...ఇది హైటెక్ డ్రామానా' అంటూ చర్చలు సాగుతున్నాయి. చీపో వద్దన్నా వైసిపి అగ్రనేతల చేత వత్తిడులు చేయించి మన్నెమాల పార్టీలోకి చేరుతున్నారన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఒకవేళ పార్టీలోకి చేర్చుకుంటే ఒక్క అల్లూరు మండలానికే పరిమితం చేయాలన్న ఆలోచనలో ఎమ్మెల్యే వున్నట్లు వైసిపి నేతలు బహిరంగంగా చెబుతున్నారు. వైసిపి అగ్రనేతల ఆదేశాలకు ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి తలొగ్గి సస్పెన్షన్ రద్దు చేయించి పార్టీలోకి ఆహ్వానించి పలచన పడతారా లేదా అన్నది వేచిచూడాల్సి వుంది.

## రైల్వే గార్డు కౌన్సిల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**బిట్రగుంట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్రగుంట రైల్వే స్టేషన్‌లో ఆదివారం ఆలిండియా గార్డ్స్ అసోసియేషన్ 59వ వార్షికోత్సవం సందర్భంగా రైల్వే గార్డులు రక్తదాన శిబిరం నిర్వహించారు. నెల్లూరు రెడ్‌క్రాస్ సహకారంతో నిర్వహించిన ఈ రక్తదాన శిబిరానికి ఒంగోలు టియంయస్ డాక్టర్ ఐ.వి.రమణారావు, సీనియర్ డియంఅండ్‌వో ఎస్ఎస్ కుమార్, బిట్రగుంట రైల్వే స్టేషన్ సూపరింటెండెంట్ మురళీధర్‌రెడ్డి, రైల్వే ఎంప్లాయిస్ సంఘ నాయకులు రాజశేఖర్, పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, వాకర్స్ అసోసియోషన్ సభ్యులు తమ సహకారాన్ని అందించారు.

## జూపూడి ప్రభాకర్ వ్యాఖ్యలపై దళిత సంఘర్షణ సమితి నిరసన



**బిట్రగుంట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్‌రావు విదేశీ విద్యకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పేరు బదులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేరు పెట్టడంలో తప్పులేదని చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ పీడిత ప్రజల ఆశాజ్యోతి అయిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పేరును విదేశీ విద్యకు తీసివేసి జగన్‌పేరు పెట్టడం వల్ల ప్రపంచ వ్యాప్తంగా తెలుస్తుందని జూపూడి మాట్లాడటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. జూపూడి ప్రభాకర్‌రావు ఏపార్టీ గెలిస్తే ఆ పార్టీ వద్ద రాజకీయాలు చేసి పబ్బంగడుపుకుంటున్నారని విమర్శించారు. ఈయన వ్యాఖ్యలను బహుజన సమాజం, అంబేద్కర్ వాదులు తీవ్రంగా ఖండించాలన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని పొగిడి ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ అయి 100 కోట్ల రూపాయల కుంభకోణానికి పాల్పడ్డాడన్నారు. ప్రస్తుతం వైసిపి ప్రభుత్వం దళితులకు సంబంధించిన 27 సంక్షేమ పథకాలు తీసివేయడంతో పాటు 623 హత్యలు, అత్యాచారాలు, దళితుల భూఆక్రమణలు జరిగితే ఏ ఒక్క రోజు కూడా ఆయన నోరుమెదపకపోవడం హాస్యాస్పదమన్నారు. ఈ కార్యక్రమంలో దుగ్గిరాల తిరువళ్ళూరు. సాదు ప్రసాద్, ఆత్మకూరు తేజ తదితరులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు.

## వైభవంగా శ్రీ విఘ్నేశ్వర, సుబ్రమణ్య, అయ్యప్ప ఆలయానికి శంఖుస్థాపన



**బిట్రగుంట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** బోగోల పంచాయతీలోని మణికంఠనగర్ నందు ఆదివారం శ్రీ విఘ్నేశ్వర, సుబ్రమణ్య, అయ్యప్ప ఆలయాలకు వైభవంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. రోహిణి నక్షత్ర యుక్త మేషలగ్నంలో ఈ శంఖుస్థాపనను చేశారు. శైవ ఆగమ పండితులు వెంకట సుబ్బయ్యాశర్మ బృందం ఆధ్వర్యంలో విఘ్నేశ్వర పూజ, మండపారాధన, వాస్తు పూజ అనంతరం శంఖు అభిషేకాలు, హోమ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో అమర బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, సాయి సేవకులు డాక్టర్ ఆనందసాగర్, పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పసుపులేటి వెంకటేశ్వర్లు, వైసిపి నేత తుమ్మల రమణయ్యానాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నేడు టిటిడి ఆధ్వర్యంలో ఉమామహేశ్వరపురంలో సత్యనారాయణస్వామి వ్రతం

**బిట్రగుంట, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** బోగోలు మండలం ఉమామహేశ్వర గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ నెల్లూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం మనగుడి సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించబడుతుందని గ్రామ సర్పంచ్ ఇస్సారపు సావిత్రి తెలిపారు. కావున ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసి శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆమె కోరారు.

## బాపనపాడులో టిడిపి తీర్ధం పుచ్చుకున్న యువత



**బుచ్చి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని బాపనపాడులో పెద్దఎత్తున యువత టిడిపిలో చేరడం శుభపరిణామమని కోవూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. ఆదివారం బాపనపాడులో యువత పార్టీలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడుతు ఏడిమ్ .పెంచలరెడ్డి, ఏడిమ్ . ప్రసన్నకుమార్‌రెడ్డి ఆద్వర్యంలో సుమారు 40 మంది టిడిపి తీర్థం పుచ్చుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. బాపనపాడులో టిడిపికి అత్యధిక మెజార్టీ రావాలని అందుకు యువత కృషి చేయాలని అన్నారు. బాపనపాడు గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని అన్నారు. అధికారంలోకి రానున్నది తెలుగుదేశం పార్టీ అని ఆయన దీమా వ్యక్తం చేశారు. బాపనపాడు యువతకు అన్ని విధాల సహకారం అందిస్తామన్నారు. యువత రాజకీయాలలోకి రావాలి. తెలుగుదేశం పార్టీ యువతకు ప్రత్యేకంగా ప్రాధాన్యత అందిస్తామని అన్నారు. కాగులుపాడు గ్రామ పంచాయితీ తీసుకోని రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిది చెముకుల కృష్ణ చైతన్య, రైతు విభాగం జిల్లా అద్యక్షులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, జిల్లా బిసి నాయకులు బత్తల హరికృష్ణా, బండ్ల కొండయ్యా, వింజం రామానాయుడు, కాగులుపాడు నాయకులు శంకర్, రవి, పలువురు టిడిపినాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## ఏడుగురు పేకాటరాయుళ్లు అరెస్ట్

**ఉలవపాడు, ఫిబ్రవరి18, ప్రభాతవార్త :** పేకాట రాయుళ్లను పోలీసులు అరెస్టు చేసిన సంఘటన ఉలవపాడు మండలంలో జరిగింది. ఎస్సై బాజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం ఉలవపాడు మండలంలోని రాజుపా లెం మామిడి తోటలో పేకాట అడుతు న్నారని పక్కా సమాచారం రావడంతో ఈ దాడులు నఇర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ దాడిలో ఏడుగురు పేకాట రాయుళ్లను అరెస్టు చేశారు. వారి వద్ద నుండి రూ.16400నగదు, 7బైకులను స్వాదీనం చేసుకున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా పేకాట, కోడిపందాలు, పిడిఎస్ బియ్యం దందా వంటి చట్టవ్యతిరేకమైన పనులకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఎస్సై బాజిరెడ్డి తెలిపారు.

## రేపు దుత్తలూరులో యాదవ చైతన్య వేదిక నిర్మాణం శంకుస్థాపన

**దుత్తలూరు, ఫిబ్రవరి18, ప్రభాతవార్త :** రేపు దుత్తలూరులోని యాదవ చైతన్య వేదిక నిర్మాణం శంకుస్థాపన నిర్వహిస్తున్నట్లు ఉదయగిరి జడ్పిటిసి, స్థలదాత మోడి రామాంజనేయులు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రాజ్యసభ సభ్యులు బీదమస్తాన్‌రావు, బోడె రామచంద్ర యాదవ్, మాజీమంత్రివర్యులు రఘువీరారెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్, బీద రవిచంద్రచెంచుల బాబు యాదవ్, ఆవుల వెంకట్రామయ్య యాదవ్, యాదవులకు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నూర్బాషాలకు చట్టసభల్లో స్థానం కల్పించాలి

**కావలి రూరల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** రాష్ట్రంలో నూర్బాషా దూదేకుల కులస్తులు 23 లక్షల మంది వున్నారని అయితే ఇప్పటి వరకు నూర్బాషాలకు చట్టసభలలో ఏ రాజకీయ పార్టీ కూడా అవకాశం ఇవ్వలేదని రానున్న ఎన్నికలలో రాష్ట్రంలో 2 ఎంపి స్థానాలు, 5 ఎమ్మెల్యే స్థానాలు కల్పించాలని నూర్బాషా దూదేకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు షేక్ సలీం డిమాండ్ చేశారు. కావలి నూర్బాషా దూదేకుల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం కావలి వైకుంఠపురం రామిరెడ్డి తోటలోని ఏటూరి రామిరెడ్డి కళ్యాణమండపంలో వనభోజన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నూర్బాషా దూదేకుల కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన ఆత్మీయ సమావేశంలో షేక్ సలీం మాట్లాడారు. నూర్బాషాలు ముఖ్యంగా ఎదుర్కొంటున్న సమస్య స్కూలులో టిసిలు ఇచ్చే సమయంలో కొంతమంది ప్రధానోపాధ్యాయులు ఇండియన్ హిందూ దూదేకుల అని రాస్తున్నారన్నారు. దీనివల్ల నూర్బాషాలు మైనార్టీ బెనిఫిట్స్ పొందలేకపోతున్నారన్నారు. ఈ విషయం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందన్నారు. నూర్బాషాలకు ఇండియన్ ముస్లిం దూదేకుల అని జీవో ఇవ్వాలని కోరామన్నారు. నూర్బాషా వన భోజన కార్యక్రమాన్ని అత్యంత విజయవంతంగా నిర్వహించిన కావలి కమిటీ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు మహబూబ్‌బాషా, ప్రధాన కార్యదర్శి మీరా సాహెబ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు హుస్సేన్ సాహెబ్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మస్తాన్ సాహెబ్, నెల్లూరు నగర ప్రధాన కార్యదర్శి మస్తాన్ వలి, యూత్ నాయకులు షరీఫ్, మహిళా అధ్యక్షురాలు షాహిన, రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ దిల్షాద్, గూడూరు మండల అధ్యక్షులు చాంద్‌బాషా, కావలి మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు చెన్నయ్య, కావలి అధ్యక్షులు ఖలీల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ చాంద్‌బాషా, మీడియా ఇన్‌చార్జ్ షాన్‌వాజ్, రఫి, మస్తాన్, కాళే మస్తాన్, బాదుల్లా, మస్తాన్‌వలి, ఆషాబీ, గౌస్, జిలానీ, రసూల్, సంఘం సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ద్విగ్విజయంగా నిర్వహించిన షేక్ చెన్నయ్య దంపతులు, ఖలీల్‌ను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## నా పరువు ప్రతిష్టలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు !



**కావలి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** కరపత్రాలు ముద్రించి తనపై అసత్య, రుజువు లేని ఆరోపణలు చేస్తూ పరువు ప్రతిష్టలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని జనసేన కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. తన ఫోటోను మార్ఫింగ్ చేసి తన పరువు తీసిన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని ఆయన కావలి డిఎస్పీ వెం కట రమణ, పట్టణ సిఐ రాజేష్‌లను కలిసి వినతి పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. తన ఫోటోను మార్ఫింగ్ చేసి వాట్సాప్ గ్రూపులలో వైసిపి బహిష్కృత నేత మన్నెమాల సుకుమార్‌రెడ్డి మీటింగ్‌లో వున్నట్లు పెట్టారని ఆయన తెలిపారు. నా జీవితంలో ఒక్కసారి కూడా మన్నెమాల సుకుమార్‌రెడ్డితో మాట్లాడింది కానీ కలిసింది కానీ లేదన్నారు. ఓర్వలేని కొంతమంది తనపై బురదజల్లుతున్నారని ఆయన తెలిపారు. కావలిలో జనసేన పార్టీ కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభిస్తున్నానని తెలుసుకుని ఇలాంటి చర్యలకు పాల్పడ్డారన్నారు. తన సొంత డబ్బుతో రాజకీయాలు నడుపుతున్నానన్నారు. ఎవడబ్బ సొమ్ము నాకు ఇవ్వలేదన్నారు. ఎవరైనా దమ్ముంటే అసత్య ప్రచారాలు చేసే వారు నిరూపించాలన్నారు. తాను కావలిలో పుట్టానని రైల్వే బిట్రగుంటలో పెరిగానని తెలిపారు. జనసేన పార్టీలో హుందాతనంగా వుండాలన్న తలంపుతో మౌనంగా వున్నానే తప్ప చేతకాకకాదని హెచ్చరికలు చేశారు. తనపై బురదజల్లిన వారిని వదిలిపెట్టే ప్రశక్తే లేదని ఆయన హెచ్చరికలు చేశారు.

## ఏడు గంటల విద్యుత్‌తో పంటలు ఎలా

**జలదంకి, ఫిబ్రవరి18, ప్రభాతవార్త:** ప్రతికూల పరిస్థితులలో సాగులోవున్న పైర్లను కాపాడుకునేందుకు జలదంకి రైతాంగం పడరాని పాట్లు పడుతున్నారని రైతుసంఘ జిల్లా ఉపాధ్యక్షుడు రావి మాల్యాద్రి ఆవేదన వ్యక్తంచేశారు. ఆదివారం జలదంకిలో ఆయన కర్షకుల కడగండ్లను ఏకరువు పెట్టారు. అరకొర కురిసిన వార్షాలకు నాట్లువేసి సోమశిల జలాలపై బారీ ఆశలు పెట్టుకొని నాయకులు ప్రకటనలు నమ్మిన రైతుల ఆశలు అడియాశలు అయ్యాయని అన్నారు. ముఖ్యంగ అదికారపార్టీ నేతలు నీటి విషయంలో అరచేతిలో వైకుంటం చూపారని మండిపడ్డారు. ఆరు తడులువేసుకుంటు నేటివరకు ఎలోగోల పైర్లను రక్షించుకుంటున్న వారికి అసలు కడగండ్లు మొదలయ్యాయని అన్నారు. ప్రస్తుతం వెన్నుదశలోనీటి అవసరాలు ఎక్కువని అయితే నీటి వసతి గగనమైందని విరించారు. మూలిగే నక్కమీత తాటికాయ పడ్డట్టు వ్యవసాయ విద్యుత్‌లో కోతవారిని మరింత కష్టాలలోకి నెట్టిందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రస్తుత పరిస్థితులలో విద్యుత్ సరఫర మరింత పెంచి ఆదుకోవాల్సినప్రభుత్వం రెండు గంటలు కోత విదించడం దారుమని మండిపడ్డారు. పాలకుల చర్యల్ని ఆయన తూర్పారబట్టారు. దేశానికి పట్టెడన్నం పెట్టేరైతులు కన్నీటి వెతలు పట్టని పాలకులు ఎందుకని ప్రశ్నించారు. ఈపంట తుదుల్లో మార్చినెల చివర వరకైనా తొమ్మిది గంటల విద్యుత్ సరఫరచేస్తే కొంతలో కొంతైన గట్టున పడతారని లేదంటే తీవ్రంగ నష్టపోతారని కావున అదికారులు నాయకులు తగు చర్యలు తీసుకొని రైతన్నలను ఆదుకోవాల్సిన అవసరం వుందని లేదంటే పోరు బాట తప్పదని హెచ్చరించారు.

## తారకరత్నకు నివాళులర్పించిన కావ్య కృష్ణారెడ్డి



**కావలి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** స్వర్గీయ నందమూరి తారకరత్న చిత్రపటానికి పూల మాలలు వేసి టిడిపి కావలి నియోజ కవర్గ ఇన్‌చార్జ్ కావ్యా కృష్ణారెడ్డి నివాళులర్పిం చారు. కావలి టిడిపి కార్యాలయంలో ఆదివారం తారకరత్న వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కావ్య కృష్ణారెడ్డి మాట్లాడారు. యువగళం పాదయాత్రలో నారాలోకేష్ వెంట నడిచి ఆయన సిద్ధాంతాలను, ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లే క్రమంలో అకాల మరణం చెందడం బాధాకరమన్నారు. తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ఆయన చేసిన కృషి చెప్పుకోదగ్గదన్నారు. పార్టీ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## భార్గవ్ కుటుంబాన్ని పరామర్శించిన కావ్య కృష్ణారెడ్డి



**కావలి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** కావలి పట్టణ 10వ వార్డులోని బొడ్డు భవానీ శంకర్ సోదరుడు రాజా కుమారుడు బొడ్డు భార్గవ్ (బన్ను) మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కావ్య కృష్ణారెడ్డి ఆదివారం భార్గవ్ కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. మృతుడి నివాసానికి వెళ్లి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి ఆత్మకూరి నాగరాజు, ఎస్సీ సెల్ పట్టణ కార్యదర్శి వల్లేరి వెంకట కిరణ్‌కుమార్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉదయగిరిలో సంకల్ప యాత్ర నిర్వహించిన మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

ఉదయగిరి, ఫిబ్రవరి18, ప్రభాతవార్త మండలకేంద్రమైన ఉదయగిరిలోని మంగలకట్ట ప్రాంతంలో ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ఆయనకు రాష్ట్ర సాంస్కృతిక సభ్యులు అక్కి భాస్కర్‌రెడ్డి, అక్కి ప్రమీల దంపతులు, మహిళలతో కలిసి ఆయనకు హారతిపట్టి ఘనంగాస్వగతం పలికారు. ఇంటింటికి తిరిగి వైయస్సార కరపత్రాలను అందించిన ఆయన ప్రభుత్వం నుండి అందుతున్న సంక్షేమ పథకాలను గూర్చి ప్రజల స్పందనను అడిగితెలుసుకున్నారు. ముఖ్యంగా మహిళలు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న పథకాల వలన తమ జీవితాలు మారాయని, రాబోయే ఎన్నికల్లో ఫ్యాను గుర్తికి ఓటువేసి, ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా మిమ్మల్ని, రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని గెలిపించుకుంటామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం వలన రాష్ట్రం సుభిక్షంగా ఉందని, ప్రతిపక్షాలు చెప్పే అబద్ధపు వాగ్దానాలు నమ్మవద్దని, నిమ్మి మోసపోవద్దని తెలిపారు. ప్రజలకు ఎవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకుని వస్తే ఖచ్చితమైన పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు. ప్రతిపక్షాలు రైతులకు ఏమిచేశామని అంటున్నారని, రైతులకు అవసరమైన నీరు ఇప్పించడం తనకు తెలియదా అని రైతుకుటుంబంలో పుట్టిన తనకు రైతుకష్టాలు బాగా తెలుసునని ఆయనఅన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, మండల కన్వీనర్ ఓబుల్‌రెడ్డి, ఎంపీటీసీ గొల్లపల్లి తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న హెల్పింగ్ హార్ట్స్

**అనంతసాగరం, ఫిబ్రవరి18, ప్రభాతవార్త :** మండలంలోని పడమటికంభంపాడు ఎస్సీకాలనీకి చెందిన నిరుపేద కత్తి వెంకటరమణయ్య గత సంవత్సర కాలం నుండి లివర్ ఫెయిల్యూర్ సమస్య, పచ్చకామెర్లతో బాధపడుతు ఆరోగ్యం పూర్తిగా క్షీణించింది. వారు ఆర్థిక ఇబ్బందులు పడుతుండడంతో గ్రామస్తులు హెల్పింగ్ హార్ట్స్ సంస్థ సభ్యుల దృష్టికి తేగా వారు స్పందించి ఆ గ్రూప్ సభ్యులందరూ కలసి ఆదివారం 20వేల రూపాయలను వైద్యఖర్చులకు అందజేశారు. ఈకార్యక్రమంలో హెల్పింగ్ హార్ట్స్ సంస్థ కార్యదర్శి కత్తిపెంచలయ్య, 6వ వార్డు మెంబర్ సత్యాల పెంచలమ్మ, కత్తిసురేష్, కత్తిచిన్నయ్య, కత్తిరవి, నాగిపోగు శివయ్య, నాగిపోగు మల్లేష్, తిరుపాలు, దండు రమేష్‌లు పాల్గొన్నారు. కుటుంబానికి సహాయం అందజేసిన హెల్పింగ్ హార్ట్స్ ఫౌండర్ రోడ్ల వెంకటరమణారెడ్డి, వల్లూరు శ్రీనివాస్‌నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు.

## బర్డ్‌ఫ్లూ భయం

**మనుబోలు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** మండలంలో ఆదివారం చికెన్ వ్యాపారం బొక్కబోర్లా పడింది. బర్డ్‌ఫ్లూ వ్యాప్తిపైన పశుసంవర్ధకశాఖ కీలక ఆదేశాలు ఇవ్వడంతో చికెన్ అమ్మకాలపై ప్రభావం చూపింది. పొదలకూరు, చేజర్ల మండలాల్లో బర్డ్‌ఫ్లూ వ్యాధి సోకి అనేక కోళ్లు చనిపోయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బర్డ్‌ఫ్లూ వ్యాధి ఇతర ప్రాంతాలకు వ్యాప్తి చెందకుండా పశుసంవర్ధకశాఖ అధికారులు కఠిన ఆంక్షలు తీసుకుచ్చారు. ఈ ప్రయత్నంలో పొదలకూరు, చేజర్ల 22కిలోమీటర్ల దూరంలో ఫారన్ బాయిలర్, నాటుకోళ్ల అమ్మకాలు నిషేధించారు. బాయిలర్ మాంసం అమ్మకాలు చేయవద్దని ఆదేశాలు ఇచ్చారు. అలాగే బాయిలర్ మాంసం తినవద్దని కూడా హెచ్చరిక చేశారు. ఫలితంగా చికెన్ దుకాణాలు తెరిచిన కొనుగోలు దారులు రాక వ్యాపారం వెలవెలబోయింది. తెలియని అమాయకులు కొందరు చికెన్ కొన్నారు. చాలా మంది ఆదివారం రోజు చేపల కోసం ఎగబడ్డారు. మార్కెట్‌లో చేపలకు ఎక్కడ లేని డిమాండ్ పలికింది. గంటల వ్యవధిలో చేపల వ్యాపారం అమ్మకాలు జరిగాయి. ఒకప్పుడు కరోనా ఎలా భయపెట్టిందో కోళ్లకు బర్డ్‌ఫ్లూ కంగారు పుట్టించింది. కోడిమాంసం అంటే జనాలు బెంబేలెత్తిపోతున్నారు. అయితే చికెన్ ధరలు మాత్రం కేజీ రూ.260లు అమ్మడం గమనార్హం. చికెన్ అమ్మకం దారులు ఆదివారం మాంసం కొనేవాళ్ల దిక్కులు చూశారు. సోమవారం చికెన్ స్టాళ్లు తెరవాలా వద్దా అని వ్యాపారస్తులు ఆలోచనలో పడ్డారు.

## వధువు వైషవ్యకు ఆశీస్సులు



**వలేటివారిపాలెం ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** మండలంలోని శాఖవరం నివాసి వడ్లమూడి శ్రీహరిరావు-ధనమ్మల కుమార్తె వైషవ్య వివాహ వేడుకలు ఆదివారం శాఖవరంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి నెల్లూరు పార్లమెంటు తెదేపా ఉపాధ్యక్షుడు ఇంటూరి రాజేష్ హాజరైనారు. నూతన వధువును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కూనిపాలెం సర్పంచ్ నవులూరి రాజారమేష్, మాజీ సర్పంచ్ నవులూరి వెంకటేశ్వర్లు, తెదేపా నేతలు ఇంటూరి సింహాద్రి, శాఖవరం మాజీ డీలరు రామకృష్ణ తోపాటు పలువురు పాల్గొన్నారు.

## వైభవంగా కావలి నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం



**కావలి రూరల్, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** కావలి తుమ్మలపెంట రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన కావలి నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయాన్ని ఆ పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ ఆధ్వర్యంలో ఆదివారం వైభవంగా ప్రారంభించారు. వేదమంత్రాలు, మేళతాళాల మధ్య జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తొలుత జనసైనికులు కావలి జెండా చెట్టు వద్ద నుండి జనసేన పార్టీ కార్యాయం వరకు బైక్‌లు, కార్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జై జనసేన, జై పవన్‌కళ్యాణ్ అంటూ నినాదాలు చేస్తూ అందరిని ఆకట్టుకున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జనసేన పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు ఆరం యూసఫ్‌ఖాన్, జాతీయ మీడియా ప్రతినిధి, హెడ్ కాన్లిక్ట్ మేనేజ్‌మెంట్ వేములపాటి అజయ్‌కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, నెల్లూరు జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్‌రెడ్డి, కడప నియోజకవర్గ ఇన్‌చార్జ్ సుంకర శ్రీనివాసులు, ఆత్మకూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ నీలిశెట్టి శ్రీధర్, సూళ్ళూరుపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఉయ్యాల ప్రవీణ్, దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జ్ గరికపాటి వెంకట్, కోవూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, గూడూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గూడూరు వెంకటేశ్వర్లు, ఉదయగిరి నియోజకవర్గ కేర్‌టేకర్ కాశీరావులు పాల్గొని జనసేన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. వారందరికి ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులకు, కార్యకర్తలకు అళహరి సుధాకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు, పవన్‌కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

## గిరిజన కాలనీని అభివృద్ధి చేసింది టిడిపియే



**ముత్తుకూరు, ఫిబ్రవరి18, ప్రభాతవార్త :** మండంలోని బ్రహ్మదేవం పంచాయతీలోని గిరిజన కాలనీ టిడిపి హయాంలోనే అభివృద్ధి జరిగిందని టిడిపి యువనాయకులు తిరుమలశెట్టి సతీష్ అన్నారు. మండల మైనార్టీ నాయకులు ఆలిముత్తు, మాజీ ఎంపీపీ దీనయ్యతో కలిసి స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం బ్రహ్మదేవం పంచాయతీలో విజయవంతం కావడంతో ఓర్చుకోలేక వైసీపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. గిరిజన కాలనీకి వెళ్లేందుకు అప్పటి శాసనసభ్యులు దివి శేషారెడ్డి, స్థానిక సర్పంచ్ కొత్తపల్లి శ్రీనివా సులు, మన్నేపల్లి తిరుపతయ్య దగ్గరకువెళ్లి ఆ గిరిజన కాలనీలోకి వెళ్లేందుకు దారి కావాలని ఆయనను కోరవడం జరిగింది. దారి ఏర్పడిన తర్వాత ఆ కార్యక్రమాన్ని టిడిపి, కాంగ్రెస్, గ్రామస్తుల సహకాంతోనే రోడ్డు ఏర్పాటు చేశామని, అదేవిధంగా గిరిజన కాలనీలో హైస్కూల్‌ను కూడా ఏర్పాటు చేయడం జరిగింద ని ఆయన అన్నారు. గిరిజన కాలనీలో ఆలిముత్తు టిడిపి హయాంలో మరుగుదొడ్లు కట్టించాడని, వీరి హయాంలో మరుగుదొడ్లు నిరుపయోగంగా కట్టారని విమర్శించారు. అభివృద్ధికి మేము ఎప్పుడూ సహకరిస్తామని అది తెలియని వైసీపీ నాయకులు మాపైఅవాక్కులు, చవాక్కులు చేయడం మంచి దికాదన్నారు. బలవంతంగా పార్టీలోకి తీసుకుని వెళ్లి కండువాలు కప్పారన్నారు. ఎవరైనా ఇష్టపూర్వకంగా పార్టీలోకి వస్తేనే తీసుకుని వెళ్లాలి తప్ప ఇలాంటి రాజకీయాలు చేయవద్దన్నారు. మరళా టిడిపి అధికారంలోకి వస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దాసరి శివప్రసాద్, నాటారినాగేంద్ర, పల్లాల రవి, నెల్లూరు వెంకటస్వామి, నెల్లూరు పాపయ్య, అత్తిపాటి సురేష్, పసుపలేరి మురళి, చలపతి, శివ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అటవీ భూముల్లో తవ్వకాలు నిర్వహిస్తే కఠిన చర్యలు



సైదాపురం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త మండలంలో ఉన్న అటవీ భూముల్లో ఎవరైనా అక్రమంగా అనుమతులు లేకుండా తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నెల్లూరు అటవీశాఖ రేంజర్ ఎస్ మాల్యాద్రి హెచ్చరించారు. మండల పరిధిలోని చాగణం గ్రామ సమీపంలో ఉన్న రిజర్వు ఫారెస్టులో పాడుబడిన చంద్రగణి మైన్ సమీపంలో యంత్రాల సహాయంతో అక్రమ మైనింగ్ తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తున్న వాహనాలపై ఆదివారం ఉదయం రేంజర్ మాల్యాద్రి తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఒక టిప్పర్, ఒక ఇటాచి, ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ అటవీ భూముల్లో తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. చాగణం రిజర్వు ఫారెస్టులో కొంత మంది వ్యక్తులు యంత్రాల సహాయంతో తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తున్నారని, పక్కా సమాచారం రావడంతో జిల్లా అటవీశాఖ అధికారి ఆవుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి మూడు యంత్రాలను సీజ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ దాడుల్లో ఎఫ్ఎస్ఓ అమీనయ్య, బీట్ ఆఫీసర్లు గిరిజ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వీపీఆర్‌కు ధన్యవాదాలు తెలిపిన రైతులు



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త** రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఆదివారం నెల్లూరులోని ఆయన నివాసంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గం కొమ్మరపూడి గ్రామానికి చెందిన పలువురు పేద రైతులు కలిసి ధన్యవాదాలు తెలిపారు. జగనన్న కాలనీకి సంబంధించి భూ సేకరణ పరిహారం బకాయిలపై పలువురు రైతులు గంతలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. కొందరు రైతులకు పరిహారం వచ్చిందని, మరో 62 మంది రైతుల భూములకు పరిహారం ఇంకా జమ కాలేదని ఆయన దృష్టికి తెచ్చారు. దాంతో స్పందించిన ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పేద రైతులకు పరిహారం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట మేరకు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ఆయన 62 మంది రైతుల భూములకు సంబంధించి రూ.7.70 కోట్లు వారి ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా తమ సమస్యపై స్పందించి పరిష్కరించిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. మమ్మల్ని ఆదుకున్న మనసున్న మారాజు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి రుణపడి ఉంటామని అన్నారు.

## నెల్లూరు రూరల్ టీడీపీలో జోరందుకున్న చేరికలు



**నెల్లూరు ఫిబ్రవరి 18, ప్రభాతవార్త- వైద్యం** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో చరిత్ర ఎరుగని మెజార్టీతో టీడీపీ గెలువబోతున్నట్లు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 12వ డివిజన్, వావిలేటిపాడుకు చెందిన ఎస్‌డీ అప్సర్ భాషా వారి మిత్రబృందం నేటి ఉదయం రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. టీడీపీ అధికారంలో లేని రోజుల్లో మేమందరం తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీకి అండగా నిలబడతామని, స్థానిక ఎమ్మెల్యేగా మీకు అండగా నిలబడతామని పెద్దఎత్తున వాడవాడల నుంచి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని అన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో చరిత్ర ఎరుగని మెజార్టీతో భవిష్యత్తులో మళ్లీ రావాలన్నా కూడా రాని అతి పెద్ద మెజార్టతో నెల్లూరు రూరల్ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ విజయం సాధించబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జీ సాబీర్ ఖాన్, టీడీపీ నాయకులు చింతా ప్రభాకర్‌రెడ్డి, కుండా వెంకట రమణయ్య, కుంచాల విజయ్ భాస్కర్, రెహమాన్, గౌస్ అహ్మద్, రఫీ, ఆల్తూరు మస్తానయ్య, అన్నపరెడ్డి సురేష్, అన్నపరెడ్డి వేణు, సుధాకర్, రవి, సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ ప్రక్రియ మరింత వేగవంతం కావాలి



**కోవూరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** . కోవూరు మండలంలోని ప్రధాన సచివాలయంలో జరుగుతున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆదివారం కోవూరు డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్, ఎంపీడీవో శ్రీ రామాంజనేయులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ లబ్ధిదారులకు ఎంతో ఉపయోగకరమన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ ప్రక్రియకు లబ్ధిదారులు పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు. గ్రామ రెవెన్యూ అధికారి శ్రీనివాసులురెడ్డి, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, తదితరులు ఉన్నారు.

## నారాయణకి లక్ష మెజార్టీ ఖాయం..!

### - అధికారంలోకి రాగానే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్ పూర్తి

### - మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి

**నెల్లూరు ఫిబ్రవరి 18, ప్రభాతవార్త** రాబోయే ఎన్నికల్లో పొంగూరు నారాయణ లక్ష మెజార్టీతో నెల్లూరు నియోజకవర్గంలో గెలుస్తారని ప్రజలే చెబుతుండటం చాలా ఆనందంగా ఉందని ఆయన సతీమణి రమాదేవి అన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఆమె నెల్లూరు నగరం 39వ డివిజన్ మూలాపేటలోని రాజాగారివీధి తదితర ప్రాంతాల్లో స్థానిక టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలతో కలిసి పర్యటించారు. డివిజన్‌లోని ప్రతి ఇంటికెళ్లి రాబోయే ఎన్నికల్లో టీడీపీకి ఓట్లు వేసి నారాయణని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె ప్రజల్ని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు అమ్మ.. మీరు ప్రశాంతంగా. మేము నారాయణ సార్‌ని ఈ సారి లక్ష మెజార్టీతో గెలిపించుకుంటామని చెబుతుండటంతో ఆమె ఆనందం వ్యక్తం చేశారు. 2014లో దోమలు లేని నెల్లూరు నగరంగామార్చేందుకు మాజీమంత్రి నారాయణ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్‌ను తీసుకువచ్చారన్నారు. అయితే 90శాతం పూర్తి అయిందని, మిగిలిన పది శాతం చేసే లోపు ఎలక్షన్ కోడ్ రావడంతో ఆ పథకం మధ్యలోనే ఆగిపోవడం జరిగిందని గుర్తు చేశారు. కానీ ఈ డివిజన్‌లో ప్రధాన సమస్య ఏమిటంటే సాధారణంగా మన మధ్య దోమలు ఉంటాయని.. కానీ ఇక్కడ మాత్రం దోమలు మధ్య ప్రజలు జీవిస్తున్న పరిస్థితి ఏర్పడిందని స్థానికులు నా దృష్టికి తీసుకువచ్చారని చెప్పారు. ఐదేళ్లు ఓపిక పట్టారు కదా ఇక కేవలం రెండు నెలలు మాత్రమే ఓపికగా ఉండండి.. వచ్చేది మన ప్రభుత్వమే.. నారాయణ రాగానే ఫస్ట్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం పూర్తి చేసి దోమలు లేని నెల్లూరు సిటీగా తీర్చిదిద్దుతారని రమాదేవి స్థానికులకి హామీ ఇచ్చారు. అదే విధంగా అన్ని డివిజన్లలోని నిరుపేదలు ఇంటి సమస్యను తెలియజేస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వం మాకు ఆ ఇల్లులు కూడా ఇవ్వలేదని చెబుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో 39వ డివిజన్ అధ్యక్షులు అన్నంగి ప్రసాద్, జనరల్ సెక్రటరీ సుజనా, యూనిట్ ఇన్‌ఛార్జీ గోపిక, బూత్ కన్వీనర్ కొత్తూరు మురళీమోహన్, బీఎల్‌ఏ గడియారం మురళి, టీడీపీ ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం




**అల్లూరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త** అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని సింగపేటలో ఆదివారం ప్రైత సిద్ధాంత ఆదికర్త ఆచార్య ప్రబోధానంద యోగీశ్వర స్వామి రచించిన అనుబంధ గ్రంధాలను గ్రామంలో ప్రచారం నిర్వహించారు. మాఘమాసంలోని మాఘపౌర్ణమి, రథసప్తమి, శివరాత్రి పండుగల ప్రత్యేకతలపై ప్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారాన్ని గ్రామంలో ఇంటింటికి వెళ్లి నిర్వహించామని హిందూ జ్ఞాన వేదిక నెల్లూరు కమిటీ అధ్యక్షులు డి.సూరమౌళి తెలిపారు. ఈ ప్రచారంలో ప్రచార సభ్యులు ప్రదీప్, కృష్ణ, మహేంద్ర, కోటేశ్వరరావు, సుందరరాజా, ఎన్.సి.రామయ్య, డి.వి.ప్రసాద్, పద్మజ, శేఖర్, నరసింహప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## చాముండేశ్వరి మహాదేవికి త్వరలో మహా కుంభాభిషేకం



కోవూరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త : . కోవూరులోని బుద్ధి పద్మావతి కళ్యాణ మండపంలో ఆదివారం శ్రీ రామలింగ చాముండేశ్వరి మహాదేవికి చేయతలపెట్టిన మహా కుంభాభిషేకంపై దేవాంగ సంక్షేమ సంఘం నేతలు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు పి. మధుసూదన్‌రావు మాట్లాడుతూ ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి చాముండేశ్వరి మహాదేవికి మహా కుంభాభిషేకం చేపడితే ఇటు గ్రామానికి, అటు దేవాంగ సంక్షేమ సంఘానికి ఎంతో మేలు జరుగుతుందని రుత్వికులు తెలిపారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ మహా కుంభాభిషేకం నిర్వహించడం వలన గ్రామానికి కూడా మంచి జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎస్. వెంకట సురేష్, ఎన్ఆర్ఐ భీమేశ్వరరావు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ జయరామయ్య, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్‌రావులు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు జీవీ నాగేశ్వరరావు, జె. మహేష్, పి. శ్రీనివాసులు, కోశాధికారి పి. రవి, సహాయ కోశాధికారి జె. మధుసూదన్‌రావు, సంయుక్త కార్యదర్శులు పి. సుదర్శన బాబు, పి. సుధాకర్, తదితరులు ఉన్నారు.

## కోళ్లకు బర్డ్ ఫ్లూతో పెరిగిన చేపలు , మటన్ అమ్మకాలు



**కోవూరు, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని గుమ్మలదిబ్బ గ్రామంలో ఇటీవల కోళ్లకు బర్డ్ ఫ్లూ వ్యాధి సోకడం, తదనంతరం ప్రయోగశాలలో ఈ వ్యాధి నిర్ధారణ కావడంతో జిల్లా అధికారులు ఈ వ్యాధి సోకిన గ్రామం నుంచి కిలోమీటర్ల పరిధిలో 3 రోజుల పాటు చికెన్ అమ్మకాలను నిలిపివేయాలని ఆదేశాలు ఇచ్చిన విషయం విధితమే. ఈ మేరకు ఆదివారం కోవూరు పట్టణంలో ఎక్కడా కూడా చికెన్ అమ్మకాలు చేపట్టిన దాఖలాలు లేవు. ఇప్పటికే ఈ విషయమై కోవూరు సీఐ టీవీ శ్రీనివాసరావు, ఎస్సై రంగనాథ్ గౌడ్‌లు చికెన్ విక్రయదారులను స్టేషన్‌కు పిలిపించి మూడు రోజుల పాటు చికెన్ అమ్మకాలు చేయరాదని, ఒకవేళ చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఆదివారం కోవూరులో ప్రజలు చేపలు, మటన్ కొనుగోళ్లపై ఎక్కువ ఆసక్తి చూపారు. దీంతో ఇవి విక్రయించే ప్రాంతాల్లో ప్రజల రద్దీ ఎక్కువైంది. ప్రజల్లో కూడా చికెన్ తినకూడదనే విషయానికి రావడంతో ఈ కోళ్ల చికెన్ దుకాణాల్లో ఎటు చూసినా పొట్టేళ్ల కలేబరాలే కానవచ్చాయి.

## ఎన్నికల సెక్టార్ అధికారులకు మేకపాటి కళాశాలలో శిక్షణ




**ఉదయగిరి, ఫిబ్రవరి18, ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలోని శ్రీ మేకపాటి వ్యవసాయకళాశాలలో గల సమావేశ మందిరంలో ఎన్నికల సెక్టార్ అధికారులకు, పోలీసులకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్‌కుమార్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కావలి డిఎస్పీ ఎం.వెంకటరమణ, ఉదయగిరి సిఐ వి.గిరిబాబు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఏప్రిల్‌లో జరగబోయే ఎన్నికల్లో సెక్టార్ అధికారులు అనుసరించాల్సిన పలు అంశాలమీద వారికి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సమయంలో సిబ్బంది తమకు కేటాయించిన విధులను ఎన్నికల కమీషన్ అధికారుల ఆధ్వర్యంలో సక్రమంగా నిర్వహించే విధంగా పలు సూచనలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గంలోని పలు మండలాల అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరి ఆత్మీయ సమావేశానికి హాజరైన మేకపాటి


ఉదయగిరి, ఫిబ్రవరి18, ప్రభాతవార్త మండలకేంద్రమైన ఉదయగిరిలోని దుర్గంపల్లిలో ఉదయగిరి పట్టణానికి చెందిన వైసీపీ నాయకులు ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఉదయగిరి సర్పంచ్ షేక్.ఎస్‌దాని, ఎల్‌విఆర్ కళాశాల కరస్పాండెంట్ నరసింహారెడ్డి, మండల కన్వీనర్ ఓబుల్‌రెడ్డి నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు పలురకాల సమస్యలను సమన్వయర్త దృష్టికి తీసుకుని వచ్చారు.
సానుకూలంగా అందరి సమస్యలను విన్న ఆయన ప్రతిఒక్కరూ పార్టీ ఆదేశాలకు లోబడి పనిచేయాలని, పార్టీ గెలుపుకు కృషి చేయాలని, చిన్నచిన్న సమస్యలు ఉంటే సమన్వయంతో సర్దుకుని వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాట్లాడుతూ తమ మధ్య ఉన్న చిన్నచిన్న సమస్యలను తమలోతాము చర్చించుకుని సమస్యలు లేకుండా ముందుకు వెళ్తామని, ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్‌రెడ్డి గెలిచేవరకు నిద్రపోమని శబదం చేశారు. రాబోయే ఎన్నికల్లోరాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రమాణం చేయడమే లక్ష్యమని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉదయగిర ఉపసర్పంచ్ ముత్తుజా, మైనార్జీ సెట్ జిల్లా అధ్యక్షులు గడియాల్సి ఎస్‌దాని, ఉప్పుటూరి శ్రీను, విశ్రాంత ఉద్యోగి అశోక్‌కుమార్, అక్కుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామవాలంటీర్లను అవార్డులతో సత్కరించనున్న ప్రభుత్వం



ఉదయగిరి, ఫిబ్రవరి18, ప్రభాతవార్తఉదయగిరిలోని ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివో డి.ఈశ్వరమ్మ విలేకర్ల సమావేశం నిర్వహించారు. మండలంలోగల 17పంచాయతీల్లో ఏర్పాటు చేసిన 12సచివాల యాలకు సంబందించి 183మంది గ్రామ వాలం టీర్లను సన్మానించబోతున్నట్లు తెలిపారు. సచివాలయాల పరిధిలో పనిచేస్తున్న 196మంది వాలంటీర్లలో 183మంది సేవా మిత్ర ,సేవా రత్న అవార్డులకు ఎంపికైయ్యారని తెలిపారు. వీరిని త్వరలో ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి చేతులమీదుగా సన్మానించి అవార్డులు అందించే కార్యక్రమం జరుపుతామని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే క్రమంలో వీరుచేస్తున్న సేవలను గుర్తించిన ప్రభుత్వం వీరిని అవార్డులకు ఎంపిక చేసిందని తెలిపారు. ఇందులో 178మంది సేవామిత్ర అవార్డుకు, 5మంది సేవారత్న అవార్డుకు ఎంపికైయ్యారని తెలిపారు.

## రాష్ట్ర అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం



**సైదాపురం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని, రానున్న ఎన్నికల్లో పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించి టీడీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేయాలని మండల టీడీపీ అధ్యక్షులు కట్టా మోహన్‌కృష్ణారెడ్డి ప్రజలను కోరారు. మండల పరిధిలోని చీకవోలు గ్రామ పంచాయతీలో రెండో రోజు కట్టా మోహన్‌కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంపై గడపగడపకు వెళ్లి వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు నలమారు వెంకటేశ్వరరెడ్డి, మండల యూనిట్ ఇన్‌ఛార్జీ తోట శ్రీనివాసులురెడ్డి, యూత్ అధ్యక్షులు అడ్డాల కిరణ్‌కుమార్‌యాదవ్, కొండూరు శంకర్‌రాజు, తాళ్లపాక పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా పదోతరగతి విద్యార్థుల వీడ్కోలు సభ



**ఉలవపాడు, ఫిబ్రవరి18, ప్రభాతవార్త** ఉలవపాడు శ్రీసాయి హైస్కూల్లో ఆదివారం 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వీడ్కోలు కార్యక్రమాన్ని అట్టహాసంగా ఆనందోత్సాహాల మధ్య 9,10వ తరగతి విద్యార్థులు జరుపుకున్నారు. 10వ తరగతి విద్యార్థులు తమ బాల్యాన్ని సాయి హైస్కూల్లో ఉన్న తమ అనుబంధాలను వ్యక్తపరిచారు. ప్రతిఒక్క విద్యార్థి వారి మనోభావాలను ఉపాధ్యాయులతో తమకున్న ఆత్మీతయను తెలియజేస్తూ రాబోయే రోజుల్లో వారి భవిష్యత్తు ప్రణాళిక తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈవో ప్రసాద్‌రావు హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల విద్యార్థులు 10వ తరగతిలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. హైస్కూల్ కరస్పాండెంట్ కేశవరపు జాలిరెడ్డి మాట్లాడుతూ 10వ తరగతి స్కూల్ లైఫ్ ముగిసిందని, కానీ భవిష్యత్తుకి పునాది అన్నారు. హార్డ్ వర్క్ గురించి తన అనుభవాలను విద్యార్థులకు తెలియజేస్తూ అధునిక కాలంలో ప్రతి విద్యార్థి మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. తమ విద్యార్థుల నుండి సైంటిస్ట్‌ని చూడాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం ప్రిన్సిపల్ కేశవరపు శేషయ్య మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు కొద్ది రోజుల్లో పబ్లిక్ పరీక్షలు ఉన్న నేపథ్యంలో అందరూ కష్టపడి చదవాలని తెలిపారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మన రాష్ట్ర గీతానికి నృత్యం చేసిన నారాయణపురం బాలికలు

**బుచ్చి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త** సింహపురి బాలోత్సవం సందర్భంగా నారాయణపురం మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ఆలపించిన మన రాష్ట్ర గీతం " మాతెలుగు తల్లికి మల్లెపూదండ" గీతానికి నారాయణపురం బాలికలు చక్కగా నృత్యం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు ప్రధానోపాధ్యాయులు డాక్టర్ చీదరాల చెన్నయ్యను అభినందించారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతు విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడుతాయని అన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్దుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కావ్య కృష్ణారెడ్డిని సత్కరించిన టిఎన్ఎస్ఎఫ్ నాయకులు



**కావలి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కావ్య కృష్ణారెడ్డిని టిఎన్ఎస్ఎఫ్ నాయకులు గజమాలతో, దుశ్శాలువాలు, పూలమాలలు, పూలబొకెలతో ఘనంగా సత్కరించారు. ఆదివారం కావ్యా నివాసానికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దార్ల శివకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కిషోర్, జిల్లా కార్యదర్శి కె.మనోజ్‌కుమార్, కావలి పట్టణ నాయకులు సాయితేజరెడ్డిలు కావ్యాని ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడారు. తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు, కావలి ఎమ్మెల్యేగా కావ్యా కృష్ణారెడ్డిని గెలిపించి, ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడుని గద్దె నెక్కించేందుకు శాయశక్తులా కృషి చేస్తామని తెలిపారు.

## చెంచుగానిపాళెం, రాజువారిచింతలపాళెం నాయకులు టిడిపిలో చేరిక



కావలి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త కావలి రూరల్ మండలం చెంచుగానిపాళెం, రాజువారిచింతలపాళెం గ్రామాలకు చెందిన వైసిపి నేతలు భారీగా తరలివచ్చి టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కావ్య కృష్ణారెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. ఆదివారం కావ్యా నివాసానికి తరలివచ్చి టిడిపి పార్టీలో చేరారు. చెంచుగానిపాళెంకు చెందిన నాసిన జ్వాలారావు, పోసిన శ్రీనివాసులు, జ్యోతిబాబురావు, జ్యోతి వేణు ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో యువకులు వైసిపి పార్టీకి స్వస్తి చెప్పి టిడిపిలో చేరారు. వారందరికి కావ్యా టిడిపి కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే రాజువారిచింతలపాళెం గ్రామానికి చెందిన పేముల మాల్యాద్రి ఆధ్వర్యంలో వైసిపి నాయకులు ఆ పార్టీకి గుడ్‌బై చెప్పి కావ్యా సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి టిడిపి కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రతి ఒక్కరికి అండగా వుంటానన్నారు. ఏ సమస్య వచ్చినా తన ఇంటి తలుపు తడితే వెంటనే స్పందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజమాతంగి అలంకారంలో అమ్మవారు



**వింజమూరు, ఫిబ్రవరి18, ప్రభాతవార్త** :వింజమూరులోని అయ్యప్పస్వామి ఆలయంలో రాజశ్యామలాదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 9వ రోజు ఆదివారం అమ్మవారిని పూలతో ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారు రాజమాతంగి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక పూజలు , హోమాలు , మహా పూర్ణాభిషేకం, సువాసిని పూజలు నిర్వహించారు. నవరాత్రుల్లో భాగంగా మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు సాయిస్వామి మాట్లాడుతూ రాజమాతంగి అమ్మవారిని ప్రార్థించడం ద్వారా ఉద్యోగ ప్రాప్తి, ఉద్యోగ ఉన్నతి, రాజకీయ ఉన్నతి లభిస్తుందన్నారు. అమ్మవారి కృపా కటాక్షాలు భక్తులకు మెండుగా ఉంటాయన్నారు.

## నృత్యవిద్యాలయంలో ఘనంగా గజ్జపూజ

**ఆత్మకూరు, ఫిబ్రవరి18, ప్రభాతవార్త :** ఆత్మకూరులోని శ్రీభారతీ సంగీత నృత్య విద్యాలయంలో ఆదివారం ప్రథమ గజ్జపూజ , కింకిణీధారణ, కార్యక్రమాలను నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శివాలయం పూజారి మేళ్ళచెరువు శివకుమార్‌శర్మ హాజరై విద్యార్థులను ఆశీర్వదించారు. నృత్యవిద్యాలయ నిర్వాహకులు కె.అపర్ణ, వారి సహాయకుల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఈ నృత్యవిద్యాలయంలో విద్యార్థులు వారి నృత్య విద్యాభ్యాసం పూర్తయిన సందర్భంగా నాట్యగురువు ఆనంద్ నిర్వహణలో మువ్వలధారణ, నాట్య నివేదన జరిగింది. చిన్నారులు నిర్వహించిన నృత్యప్రదర్శనను తిలకించిన పలువురు హర్షం వ్యక్తం చేశారు. 15మంది చిన్నారులకు కింకిణీధారణ చేశారు. ఈ కార్యక్రమంలో అతిథులను, గురువులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.